# ఉప్పల్‌కు వంద పడకల ఆస్పత్రి మంజూరు



సీఎం కేసీఆర్‌కు ఆస్పత్రి కోసం వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి(ఫైల్)




నాచారం హెచ్‌ఎంటీనగర్ చౌరస్తాలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ

- సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే బేతి
- కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే అభ్యర్థి బండారి
- బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

ఉప్పల్, అక్టోబర్ 3 : ఉప్పల్‌కు వంద పడకల ఆస్పత్రి ని మంజూరు చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రూ.37.50 కోట్ల నిధుల మంజూరుతో అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఉప్పల్‌లో సంబురాలు జరుపుకొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంపై వివిధ కాలనీల్లో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. వంద పడకల ఆస్పత్రి మంజూరుపై పలు ప్రాంతాలలో సంబురాలు చేసుకున్నారు.

### సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు: ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

ఉప్పల్ ప్రాంతానికి వంద పడకల ఆస్పత్రి కేటాయించిన సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం. ఆరు లక్షలకు పైగా జనాభా కలిగిన ఉప్పల్‌కు ఆస్పత్రి మంజూరు చేయడం హర్షణీయం. నగరానికి వచ్చే గ్రామీణ ప్రాంతాల ప్రజలతో పాటు ఉప్పల్ పరిసర ప్రాంతాల వాసులకు ఉప్పల్‌లో ఏర్పాటు చేసే వంద పడకల ఆస్పత్రి ఎంతో ఉపయోగపడుతుంది. గతంలో వంద పడకల ఆస్పత్రి కోసం అసెంబ్లీలో ప్రస్తావించడంతో పాటు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా వినతి పత్రం అందజేశాను. వంద పడకల ఆస్పత్రి అవసరాన్ని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్లాను. ఆస్పత్రి ని మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు. ఉప్పల్ పరిసర ప్రాంతాల ప్రజల కోసం వంద పడకల ఆస్పత్రి ని మంజూరు చేయడాన్ని స్వాగతిస్తున్నాం.

### ఉప్పల్‌కు ఆస్పత్రి కోసం కృషిచేశా..

ఉప్పల్‌కు వంద పడకల ఆస్పత్రి మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు. ఉప్పల్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఉప్పల్ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తాను. ఉప్పల్‌లోని సమస్యలను గుర్తించాను. దశలవారీగా అన్ని సమస్యలను పరిష్కరిస్తాం. ప్రభుత్వ సహకారంతో ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తా. మీ కోసం నిరంతరం పనిచేయడానికి మీ ముందుకు వస్తున్నా.. ఆశీర్వదించండి.

*– బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి*

# ఈషా విజయపథం యువతకు ఆదర్శం

### మంత్రి చామకూర మల్లారెడ్డి

మేడ్చల్, అక్టోబర్ 3 : ఈషాసింగ్ విజయపథం యువతకు ఆదర్శమని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీకి చెందిన చెందిన బీబీఏ ప్రథమ సంవత్సరం విద్యార్థిని ఈషా ఏషియన్ గేమ్స్‌లో పాల్గొని, షూటింగ్‌లో ఒక బంగారు, మూడు రజత పతకాలను సాధించింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ మైదానంలో మంగళవారం 20 వేల మంది విద్యార్థులతో సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో మంత్రి మాట్లాడుతూ.. ఒక మహిళ షూటింగ్‌లో పతకాలను సాధించడం దేశంలోనే ప్రప్రథమం అని అన్నారు. విద్యార్థిని ఈ ఘనతను సాధించడం యూనివర్సిటీతో పాటు దేశానికే గర్వకారణమన్నారు. ఆసక్తి ఉన్న రంగంపై దృష్టి సారించి, కష్టపడితే అద్భుతాలు సాధించవచ్చన్నారు. ఇందుకు ఈషా విజయమే నిదర్శనమన్నారు. అతి పిన్న వయస్సులోనే ఈషాకు అంతర్జాతీయ గుర్తింపు లభించిందన్నారు. షూటింగ్ వైపు మహిళలు వెళ్లరని, ఈషా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సాధించాలన్న లక్ష్యంతో అటువైపు వెళ్లారన్నారు. తన ఆసక్తిని గుర్తించి, షూటింగ్‌కు ప్రోత్సహించిన ఈషా తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రోత్సాహకంగా ఈషాకు రూ.10 లక్షలను చెక్ రూపంలో మంత్రి మల్లారెడ్డి అందజేశారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



ఈషా సింగ్‌కు రూ.10 లక్షలు అందజేస్తున్న మంత్రి చామకూర మల్లారెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మహేందర్ రెడ్డి

### ఈషాకు ఘన స్వాగతం..

పతకాలను సాధించి రాష్ట్రంలో అడుగుపెట్టిన ఈషా సింగ్‌కు మల్లారెడ్డి యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. శంషాబాద్ విమానాశ్రయానికి మంత్రి మల్లారెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి, యూనివర్సిటీ యాజమాన్య కమిటీ సభ్యులు డాక్టర్ ప్రీతిరెడ్డి, భద్రారెడ్డి, శాలినీ రెడ్డి, వైస్ చాన్సలర్ వీఎస్‌కే రెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు వెళ్లి స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున ఈషా విజయానికి సంకేతంగా నినాదాలు చేశారు. అనంతరం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఓపెన్ టాప్ జీపులో మంత్రి మల్లారెడ్డి, ఈషాసింగ్ పయనిస్తుండగా.. విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా కొద్ది దూరం ర్యాలీ నిర్వహించారు.

## మంజుల రెడ్డికి జేసీ బోస్ ఫెలోషిప్



సిటీబ్యూరో, అక్టోబర్ 3(నమస్తే తెలంగాణ) : సెంటర్ ఫర్ సెల్యూలార్ అండ్ మాలిక్యూలార్ బయాలజీ పరిశోధన కేంద్రంలో సీనియర్ సైంటిస్టుగా సేవలందిస్తున్న డా.మంజుల రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. బ్యాక్టీరియా అభివృద్ధిపై ఆమె చేస్తున్న అధ్యయనాలకు గాను సైన్స్ అండ్ ఇంజినీరింగ్ రీసెర్చ్ బోర్డు ఫెలోషిప్‌నకు ఎంపిక చేసింది. ఈ ఫెలోషిప్ ద్వారా వచ్చే గ్రాంట్‌తో బ్యాక్టీరియా అభివృద్ధి తీరు, కొత్త వ్యాధుల ప్రభావం వంటి అంశాలపై పరిశోధనలు విస్తరించడానికి ఆస్కారం ఉంటుందని సీసీఎంబీ వర్గాలు తెలిపాయి. కాగా డా.మంజుల రెడ్డి ఫెలోషిప్ ఎంపికపై సీసీఎంబీ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి

## విశ్వనాథ సత్యనారాయణకు ఘన నివాళి

ముషీరాబాద్, అక్టోబర్ 3: చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా మంగళవారం ప్రముఖ కవి విశ్వనాథ సత్యనారాయణ సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్‌టీఐ మాజీ ముఖ్య కమిషనర్ బుద్దా మురళీ ముఖ్య అతిథిగా పాల్గొని.. విశ్వనాథ సత్యనారాయణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నో రచనలు చేసిన విశ్వనాథ సత్యనారాయణ 20వ శతాబ్దపు తెలుగు కవి సామ్రాట్ బిరుదాంకితుడిగా పేరుతెచ్చుకున్నారని తెలిపారు. తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ అవార్డు అందుకున్న విశ్వనాథ సాంప్రదాయ సాహిత్యానికి పెద్ద దిక్కుగా నిలిచారని కొనియాడారు. గేయం, పద్య కథలు రాసినా తనదైన వ్యక్తిత్వం ప్రతిబింబిస్తుందన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, వై.జయసూర్య, కె.అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్‌టీఐ మాజీ ముఖ్య కమిషనర్ బుద్దా మురళి

## నిర్మాత అంజిరెడ్డి దారుణ హత్య

సిటీబ్యూరో, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ): వృద్ధాప్యంలోని సినీ నిర్మాతను హత్యచేసి, అతడి ఆస్తిని కాజేసే కుట్రను గోపాలపురం పోలీసులు వెలుగులోకి తెచ్చారు. గోపాలపురం పోలీసుల వివరాల ప్రకారం.. పద్మారావునగర్‌కు చెందిన జి.అంజిరెడ్డి(71) నిర్మాతగా కొన్ని సినిమాలు తీశాడు. ఇతడికి ముగ్గురు సంతానం కాగా.. ఒక కుమారుడు మోకిల్లాలో, మరో కుమారుడు, కుమార్తె విదేశాల్లో ఉంటున్నారు. అయితే అంజిరెడ్డి అమెరికాలో ఉండాలని భావించి పౌరసత్వానికి దరఖాస్తు చేశారు. ఇటీవలే అది రాగా ఇక్కడ ఉన్న ఆస్తులను విక్రయించాలని నిర్ణయించుకున్నాడు. నిర్మాతగా ఉన్న సమయంలో సీనియర్ ఫొటో గ్రాఫర్‌గా పనిచేసిన రవి కాట్రగడ్డతో చర్చించి, 8 నెలల క్రితం ఆయన అమెరికాకు వెళ్లాడు. రవి కాట్రగడ్డ, అంజిరెడ్డి ఆస్తులకు సంబంధించిన వివరాలు రియల్ ఎస్టేట్‌కు సంబంధించిన ఏజెంట్లు, వ్యాపారులు ఉండే వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేశాడు. నెల రోజుల క్రితం అంజిరెడ్డి, తన భార్యతో కలిసి తిరిగి హైదరాబాద్‌కు వచ్చాడు. ఈ నేపథ్యంలో కాట్రాగడ్డ రవి, జీఆర్ కన్వెన్షన్ యజమాని అయిన రాజేశ్‌ను అంజిరెడ్డికి పరిచయం చేశాడు. దీంతో రాజేశ్.. అంజిరెడ్డి ఆస్తుల గూర్చి చర్చించాడు. ముందుగా పద్మారావునగర్‌లో ఉన్న ఇంటిని కొనుగోలు చేస్తానని, దానికి మరమ్మతులు చేసి అందంగా తీర్చిదిద్దుతానంటూ నమ్మించాడు. అయితే, తాను సైదాబాద్‌లో ఉన్న మరో ఆస్తిని విక్రయిస్తానంటూ రాజేశ్‌తో చెప్పాడు. దానికి కూడా ఒక పార్టీ సిద్ధంగా ఉన్నదంటూ ఇద్దరు మహిళలను పరిచయం చేశాడు. ఇదిలాఉండగా.. రాజేశ్ కన్ను పద్మారావునగర్‌లో ఉన్న ఇంటిపై పడింది. అంజిరెడ్డి తన భార్యతో కలిసి గత నెల 22న అస్ట్రేలియాకు వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. అయితే, గత నెల 29వ తేదీ నాటికి ఇంటి అమ్మకం విషయాలు పూర్తి చేస్తానంటూ నమ్మించాడు. ఇంతలోనే అంజిరెడ్డి తన భార్యను అస్ట్రేలియాకు పంపించగా.. ఇక్కడ ఒక్కడే ఉన్నాడు. ఇదే అదనుగా భావించిన రాజేశ్, రెండు దఫాలుగా పద్మారావునగర్ ఇంటి కోసం రూ. 2.1 కోట్ల నగదును చెల్లించినట్లు రూ. 50 లక్షలు ఆయన భార్యకు ఇచ్చినట్లు డాక్యుమెంట్లు తయారు చేశాడు. తాను ముందుగా మేడ్చల్‌లో అద్వైత్ గేటెడ్ కమ్యూనిటీలో విల్లాను ఖరీదు చేయాలని, ఆ తరువాత తన ఇతర ఆస్తులను విక్రయిస్తానంటూ రాజేశ్‌తో మాట వరుసకు చెప్పాడు. గత నెల 29న రాజేశ్‌ను వెంటబెట్టుకొని అంజిరెడ్డి మేడ్చల్‌కు వెళ్లాడు. అక్కడ విల్లాను చూసి అస్ట్రేలియాలో ఉన్న భార్యతో చర్చించాడు.

### సెల్‌ఫోన్ సిగ్నల్స్ కట్..

అదేరోజు సాయంత్రం 5.30 గంటలకు మోకిల్లాలో ఉండే కొడుకు శ్రీచరణ్ రెడ్డి అంజిరెడ్డికి ఫోన్ చేశాడు. ఒకసారి ఫోన్ రింగ్ అయ్యింది. ఆ తరువాత స్విచ్ఛాఫ్ వచ్చింది. అనుమానంతో అతడి కుమారుడు గోపాలపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. జీఆర్ కన్వెన్షన్‌లో ఉన్న డిమార్ట్ బిల్డింగ్ బేస్‌మెంట్‌లో అంజిరెడ్డి కారు పార్కు చేసి ఉండటం, ఆ పక్కనే అతడు అపస్మారక స్థితిలో పడి ఉండటంతో ముందుగా అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కేసు నమోదు చేశారు. అదే రోజు రాత్రి అంజిరెడ్డికి ప్రమాదం జరిగిందని ఫోన్ వచ్చింది. అయితే, పోలీసులు ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తూ సీసీ కెమెరాల ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలతో అంజిరెడ్డిది హత్య అని తేల్చారు. రాజేశ్ తన భార్య, డ్రైవర్‌తోపాటు తన కన్వెన్షన్‌లో పనిచేసే ఇద్దరు బీహారీలతో కలిసి దారుణంగా హత్య చేసినట్లు నిర్ధారించారు. ఈ ఐదుగురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC
**ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సర్కిల్ నెం. 6**
**NIT No. 36/EE-6/CRZ/GHMC/2023-24** **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన** **తేది: 03-10-2023**
**పని స్వభావం:** CC & BT రోడ్లు, కమ్యూనిటీ హాల్ మరియు ఇతర నిర్వహణ పనులు. **అంచనా వ్యయం (రూ.లక్షలలో): 1508.20. బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేది & సమయం:** డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 04-10-2023న సా|| 04.00 గం. బిడ్ల స్వీకరణకు చివరి తేది: 07-10-2023న సా|| 04.00 గం. **అధికారి పేరు & చిరునామా, సెల్ నెం:** శ్రీ M. పీర్ సింగ్, EE, Div-6, CRZ, GHMC, హైదరాబాద్. సెల్ నెం: 9154960551. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్: **www.tender.eprocurement.gov.in**లో చూడవచ్చును. **గమనిక: 1% బయానాను టెండరు ప్రకటన తేదీ తరువాత పొందవచ్చును.**
సం/- **ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సర్కిల్ నెం.6, చార్మినార్ జోన్, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ.**
**DIPR RO.No. 7619-PP/CL/ADVT/1/2023-24, Dt: 03-10-2023**

**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC
**NIT No: 43/DIV.13 (Old-7B)/GHMC/2023-24**
**పని పేరు:** సివిల్ పనులు (24 నెం.లు). **అంచనా మొత్తం: రూ. 569.82 లక్షలు. బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేది & సమయం: క్ర.సం. 1 నుండి 24 పనుల కొరకు:** ప్రారంభం: 01-10-2023న సా|| 05.30 గం.నుండి/04-10-2023న సా|| 05.30 గం.వరకు. **అధికారి పేరు & చిరునామా, సెల్ నెం:** ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, డివిజన్ నెం. 13 (పాత-7B) (KZ), GHMC, ఖైరతాబాద్, హైదరాబాద్, 9154960552. తదుపరి వివరాలను **www.tender.eprocurement.gov.in**లో చూడవచ్చును.
సం/- **ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, డివిజన్ నెం. 13 (పాత-7B), GHMC.**
**DIPR RO.No. 7599-PP/CL/ADVT/1/2023-24, Dt: 03-10-2023**

**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC
**NIT No. 54/SE(KZ)/GHMC/TA/2023-2024,** **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన** **తేది: 03-10-2023**
**పనుల సంఖ్య:** CC-12. **మొత్తం: 12 పనులు. పూర్తి మొత్తం (రూ. లక్షలలో): 1079.00. బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేది:** బిడ్ దాఖలుకు ప్రారంభ తేది: 05-10-2023న మ|| 03.00 గం. బిడ్ దాఖలుకు ముగింపు తేది: 12-10-2023న మ|| 03.00 గం. **అధికారి చిరునామా, సెల్ నెం:** SE(KZ), GHMC, ఫోన్ నెం: 8790522144. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్: **www.eprocurement.gov.in**లో చూడవచ్చును.
సం/- **సూపరింటెండింగ్ ఇంజినీర్ (KZ), హైదరాబాద్ మహానగర పాలక సంస్థ.**
**DIPR RO.No. 7593-PP/CL/ADVT/1/2023-24, Dt: 03-10-2023**

**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC
**సూపరింటెండింగ్ ఇంజినీర్, సికింద్రాబాద్ జోన్.**
**'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన**
**Short NIT No.** 35/SE(M)/Sec-bad Zone/GHMC/2023-24, తేది: 30-09-2023. క్ర.సం.: 1. **NIT No.** 35/SE(M)/Sec-bad Zone/GHMC/2023-24, తేది: 30-09-2023. **పనుల సంఖ్య:** 40 పనులు. **మొత్తం 40 పనులు. అంచనా మొత్తం (రూ. లక్షలలో): రూ. 3501.90. బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేది & సమయం:** బిడ్ దాఖలు ప్రారంభ తేది & సమయం: 04-10-2023న సా|| 04.00 గం. బిడ్ దాఖలు ముగింపు తేది & సమయం: 11-10-2023న సా|| 04.00 గం. **అధికారి పేరు & చిరునామా & సెల్ నెం:** SE, సికింద్రాబాద్ జోన్, GHMC, సెల్ నెం. 9989930374. తదుపరి వివరాలను **https://www.tender.telangana.gov.in**లో చూడవచ్చును.
**DIPR RO.No. 7552-PP/CL/ADVT/1/2023-24, Dt: 03-10-2023** సం/- **సూపరింటెండింగ్ ఇంజినీర్, సికింద్రాబాద్ జోన్, GHMC.**